

***KUPPILI MANGAPATI RAO*** I.A.S.
Dist. COLLECTOR & MAGISTRATE
VIZIANAGARAM

Date : 12-05-2000

# అభినందన

'శిష్టకరణాల చరిత్ర - గృహనామాలు - గోత్రాలు' అనే యీ చిన్ని పుస్తకం రెండోసారి ప్రచురింపబడుతున్నదన్న వైనం నా కానందాన్ని కలిగించింది.

శిష్టకరణాల శ్రేయోభిలాషి, విజయనగరం జిల్లా శిష్టకరణ సంఘ పూర్వాధ్యక్షులు శ్రీ జే. వి. యస్. ప్రసాద్ తొలిసారిగా దీన్ని ముద్రించి, ఉచితంగా జాతికి అందించి చక్కని సేవ చేసారు. వారికి నా అభినందన మందారాలు.

జాతికి యావత్తూ ఉపయోగపడే యీ పుస్తకాన్ని విజయనగరం జిల్లా శిష్టకరణ సంఘం వారు ఉదారంగా మరల ప్రచురిస్తున్నందుకు నా ఆనందానికి మేర లేదు. మరికొంత సమాచారాన్ని జోడించి, పరిష్కరించి వెలుగులోనికి తెస్తున్న యీ మంచి ప్రయత్నం జాతికి మరింత ఉపయోగపడగలదని భావిస్తున్నాను.

ఈ యజ్ఞంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ నా శుభాభివందనలు.

Sd/-

**కుప్పిలి మంగపతి రావు** I.A.S.

# మేలు 'మరువం'



'శిష్ట కరణాల చరిత్ర - గృహనామాలు - గోత్రాలు అన్న ఈ చిన్ని పొత్తం సుమారు దశాబ్దం క్రిందట జాతి ఉపయోగార్థం వెలుగుచూసింది. నాచే ప్రచురించబడిన ఈ చిన్ని పొత్తం - పిట్ట కొంచెం కూత ఘనమనిపించింది. వెలుగుచూసిన వేయి ప్రతులు 'హాట్ కేక్స్'లా ఎగిరిపోయాయి. అది ఆనందమే!

అయితే ఈ సంపుటిలో మరికొంత సమాచారం చేర్చాల్సివచ్చింది. మరికొంత సమాచారం అందించాల్సి వచ్చింది. మరల వెలుగు లోనికి రావాల్సి వచ్చింది. ఇందుకు ముందుకొచ్చింది మన జిల్లా సంఘ రథ సారధులు శ్రీ పాత్తేరు గౌరీ జగన్మోహనరావు, శ్రీ బెలగాం శ్రీనివాసరావు, శ్రీ బలివాడ ధనంజయ మొదలగు వదాన్యులు. మరియు ప్రముఖ సాహితీవేత్తలు శ్రీ పట్నాయక మోహన్ శ్రీ కుప్పిలి సుదర్శన రావు పట్నాయక్ గార్లు దీన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్ది వెలుగులోనికి తెస్తున్నారు. సదా వారి మేలు 'మరువం'!

ఈ పుస్తకం తే. 9-11-86 దీన 'గరివిడి - శిష్టకరణ సంఘం' యొక్క ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా అప్పటి అఖిల భారత శిష్టకరణ సంఘ అధ్యక్షులు కీర్తిశేషులు శ్రీ పట్నాయకుని సూర్య ప్రకాశరావు గారిచే ఆవిష్కరించబడినది.

తే. 14-05-2000ది శుభదినాన మన ప్రియతమ జిల్లా పాలనాధ్యక్షులు, శిష్ట విద్యాభాస్కరులు గౌ. **శ్రీ కుప్పిలి మంగపతిరావు** ఐ.ఎ. యస్., వారి అమృతహస్తాల మీదుగా యిది మరల అవిష్కరింపబడటం మన అదృష్ట విశేషం. వారికి కృతజ్ఞతా కుసుమాంజలులు.

జాతికి యీ చిరు పొత్తం బహుధా ఉపకరించగలదని మరోసారి ఆకాంక్షిస్తూ...

అభినందన మందారాలతో,

మేల్కోరు


**జే. వి. యస్. ప్రసాద్**

పూర్వాధ్యక్షులు (జిల్లా శిష్టకరణ సంఘం)

కమ్మవీధి, విజయనగరం-2.

ఫోను : (08922)24855

# కళింగాంధ్రంలో శిష్టకరణముల చరిత్ర ఇంటిపేర్లూ వాటి పుట్టు పూర్వోత్తరాలూ !!

( సేకరణ : శ్రీ జయంతి బాలగంగాధరంగారు )

ఒక జాతికి చెందిన ఇంటి పేర్లను పరిశీలిస్తే ఆ జాతి ప్రజలు ఒకప్పడనుభవించిన వైభవమూ, సాంఘికంగా, ఆర్థికంగా ఆ జాతి పతనం కావడమూ, వారి నివసించిన మొదటి స్థావరాలు, తరువాడ కాలంలో వారి కుటుంబాల వ్యాప్తి, వలసలు సామాజికాభ్యున్నతికి వారు వహించిన పాత్ర, కాలానుగుణంగా అనుస్యూతంగా ఆ జాతి ప్రజలు తమ పూర్వీకుల నుండి నంతరించుకొన్న గుణసంపత్తి మొదలైన అంశాలు వెలుగులోకి వస్తాయి.

బరంపురం నుండి విశాఖపట్నం వరకూగల ఉత్తరాంధ్ర సాగర తీరంలో గల వివిధ జాతుల చరిత్రల్ని పరిశీలించినపుడు అధిక సంఖ్యలో ఈ ప్రాంతంలో నివసించే శిష్టకరణాలనబడే పట్నాయకుల కుటుంబాలు కనిపిస్తూంటాయి. వీరి ఇంటిపేర్లని చూస్తే ఈ జాతికి చెందిన కొన్ని మౌలికాంశాలు ముఖ్యంగా ఒకనాడు వీరనుభవించిన వైభవమూ, కాలగమనంలో ఈ జాతి ప్రజలు ఎదుర్కొన్న సాంఘిక, ఆర్థిక స్థితుల అస్తవ్యస్తత, వీరి జీవనమార్గంలో చరిత్ర సృష్టించిన ఎత్తుపల్లాల్నీ వీరి వ్యాప్తినీ గుర్తించడానికి అవకాశం వుంది.

అటు ఒరిస్సాకు చెందిన సాంఘిక చరిత్రనీ, సాహిత్యాన్నీ కళింగాంధ్ర సాహిత్య సాంఘిక చరిత్రలనూ, శాసనాల్లో స్థానిక చరిత్రల్లో కైఫీయుతుల్లో అడపాదడపా కనిపించే కొన్ని వ్యక్తుల పేర్లనీ, కొన్ని సంఘటనలనూ బేరీజువేసి చూసినపుడు శిష్టకరణాలనబడే ఈ పట్నాయకులు పంచగౌడ బ్రాహ్మణుల్లో ఉత్కళార్యశాఖకు చెందిన బ్రాహ్మణులుగా తెలుస్తుంది. మొదట్లో గంగాతీర వాసులైన వీరు తూర్పుగాంగ ప్రభువులతోనూ, ఓఢ్ర గజపతులతోనూ కళింగాంధ్రలోకి ప్రవేశించారనీ, రాజగురుపదవి నుండి గ్రామకరణం వరకు గల పదవులను నిర్వహించేవారనీ తమ వ్యవహార దక్షతకీ, ఉపాయజ్ఞతకీ విశ్వాసపాత్రతకూ ఆయా ప్రభువులచే ఆదరింపబడి మన్నింపబడ్డారని స్పష్టమవుతోంది. ఒకనాటి రాజాస్థానాల్లో వీరి పూర్వీకులు సమర్ధవంతంగా

నిర్వహించిన ఉన్నత పదవులు కాలక్రమాన ఇంటి పేర్లుగా మారిపోయి గత వైభవ చిహ్నాలుగా వట్టి ఇంటి పేర్లుగా మాత్రం నిలిచిపోయాయి.

పూర్వం వీరికి ఇంటి పేర్లుండేవా? ఉంటే అవి ఏ పద్ధతుల్లో వుండి వుండాలి? అనే విషయాలను నిరూపించడానికి తగిన అధారాలు లేవు గాని ఈ గడ్డపై అడుగుపెట్టిన వీరు మాత్రం గుర్తింపుకోసం ఇంటి పేర్లు పెట్టుకోవలసి రావడమో లేక వీరికి ఇంటి పేర్లు ఆయా పరిస్థితులనుబట్టి కలగడమో జరిగింది. మొత్తమ్మీద పట్నాయకులకు కూడా ఇంటి పేర్లు ఏర్పడ్డాయి. అంతే కాదు రాష్ట్ర సరిహద్దురేఖకి సమీపంలో వుండే కరణాల కుటుంబాల ఆచార వ్యవహారాల్లో పలుకుబడిలో వ్యక్తుల పేర్లలో ఒరియాతనం కాస్త కనిపిస్తూంటూంది కాని ఈ ప్రాంతంలో వుండే కరణాల కుటుంబాల్లో మాత్రం తెలుగుతనం వెల్లివిరిసి కనిపిస్తుంది.

**పురణాల్లో శిష్టకరణాల ప్రసక్తి :**

పద్మ, కూర్మ, బ్రహ్మాండ, విష్ణు, భవిష్యత్పురాణాల్లోనూ, పరాశరస్మృతి, బృహన్నారదీయం. చణవ్యూహం వంటి మహా గ్రంధాల్లోనూ వీరి ఉత్పత్తి, సంప్రదాయలూ ఆచార వ్యవహారాలను గూర్చి వీరికి గల కొన్ని వ్యవహార నామాలు లేక బిరుదులను పేర్కొంటూ ప్రాసంగకంగా చర్చించడం జరిగింది. వీరు చిత్ర గుప్త మహర్షి వంశం వలన జన్మించినట్లు పరాశరస్మృతిలోనూ భవిష్యకూర్మ పురాణాల్లోనూ ఒక కధకూడా వుంది.

జీవుల పాపపుణ్య విచక్షణచేసి తగిన శిక్షను యమధర్మరాజుకు సూచించాల్సిన ఉద్యోగానికి చతుర్ముఖబ్రహ్మ చిత్రగుప్త మహర్షిని యమధర్మరాజు వద్ద నియమిస్తూ, భూలోకంలో కూడా ఇలాంటి వుద్యోగానికి ప్రభువులవద్ద కొందరు మనుషులుండాలనే అవసరాన్ని గుర్తించి వెంటనే చిత్రగుప్త మహర్షి నుండి గణిత శాస్త్ర పాండిత్యాన్నీ, పరాశర మహర్షి నుండి బ్రహ్మ తేజస్సునూ గ్రహించి, తన ఎడమ కంటి నుండి ఒక కాంతి కిరణాన్ని సృష్టించి వాటితో మేళవించి ''కాయస్థచిత్రగుప్తుడనే'' పురుషుణ్ణి సృష్టింపగా దేవేంద్రుడు అతడినీ అతని సంతతి వారినీ భూలోకంలో ప్రభువులకు రాజ కార్య నిర్వహణంలో తోడ్పడేందుకు నియమించినట్లూ ఈ కధ వలన తెలుస్తోంది. ఆ చిత్రగుప్త కాయస్థుని సంతతి వారే శిష్టకరణాలనే పేరు మీద ప్రభుసేవచేస్తూ పాత్రులై మహా పాత్రులై మంత్రి

పదవులనూ రాజగురు పదవులనూ నిర్వహించేవారని చెపుతారు.

**బిరుదులు వాటి అర్థాలు :**

పై గ్రంథాల్లో ఇంకా వీరికి చెందిన వ్యవహార నామాలు లేక ఉన్నత పదవీ వాచకాలైన బిరుదులూ వీటి వ్యుత్పత్యర్థాలూ కూడా చెప్పబడ్డాయి. వీటిలో శిష్టకరణ, పట్నాయక, నాయక. మంత్రి, ధీమంతగుప్త, మహంత, శర్మ, దత్త, పాత్ర, మహాపాత్ర వంటి రాజాస్థానాల్లోని ఉన్నత పదవీసూచకాలు, శిష్టకరణ, పట్నాయక, నాయక, శర్మ, పండిత, ధైణిక వంటి విద్వత్తును సూచించే పదాలు. దాస, శిష్ట కరణ వంటి అధ్యాత్మికతా సూచకాలూ, మహంత మహాప్రశస్థి వంటి కీర్తి సూచకాలూ కనిపిస్తాయి. ఈ వ్యవహారనామాల లేక బిరుదులు యొక్క వ్యుత్పత్యర్థాల తీరు ఇలా వుంది.

**శిష్టకరణ :**

సంస్కృతంలో ''కరణ''శబ్దానికి ఇంద్రియం, పనిముట్టు అని అర్థం. ''శిష్ట '' అనే పదానికి శాసింపబడిన అని అర్థం. కనుక ''శిష్టకరణ'' పదానికి ఇంద్రియాలను స్వాధీనపరచుకొన్న మహాబ్రాహ్మణుడనే అర్థం కలుగుతోంది.

''శిష్ట'' అనే పదానికి గల అభ్యసనము అనే అర్థాన్నిబట్టీ ''కరణ'' శబ్దానికి గల సాధనము అనే అర్థాన్ని బట్టీ ''శిష్టకరణ '' పదానికి పాలనాయంత్రాంగంలో పనిముట్టుగా పహారాజుల వద్ద ఉద్యోగానికి తర్ఫీదు పొందినవాడు అనే అర్థం కూడా వస్తోంది. కాని ''సృష్టీకరణ'' పదం నుండి ''శిష్టకరణ'' పదం వచ్చివుండచ్చనే దానికి తగిన గ్రంధస్థాధారాలు కనిపించకపోవడమే కాక దూరార్థంకూడా కలుగుతుంది.

నాయక - పట్నాయక :- ''పట్నాయక'' శబ్దానికి మూలము పాఠనాయక పదమా లేక పట్టనాయక లేక పట్టునాయక పదమా అనే విషయంలో అభిప్రాయభేదాలు కనిపిస్తున్నాయి. ''శిష్టాధ్యయన కారిత్వాత్ నాయకః పరికీర్తితంః'' అనే పద్మ పురాణ సూక్తిని బట్టి పట్నాయక పదానికి పాఠనాయక పదము ఆధారంగా గొప్ప విద్వాంసుడైన ఉపాధ్యాయుడనే అర్థాన్ని చెప్పకోవాల్సివుంది.

ఇక పట్టమహిషి, పట్టపుటేనుగు, పట్టాభిషేకము వంటి పదాల

నాధారంగ 'పట్ట' శబ్దాన్ని రాజ్యాధికార సంబంధిగా నిర్ణయించినపుడు రాజ్యాధికారాన్ని అమలు జరిపే రాజోద్యోగి అని అర్థం చెప్పవలసివుంది.

''పట్ట'' శబ్ధానికి ''పట్టు బట్ట'' అనీ ''పట్టుకొను'' అనీ అర్థాన్ని ప్రతిపాదించిన వారు కూడా వున్నారు. వీరి దృష్టిలో పట్నాయకులంటే '' పట్టను పట్టుకొనే నాయకులు'' అంటే మహారాజు కొలువుచేయ వచ్చినపుడూ, కొలువు నుండి నిష్క్రమించినపుడూ అతని వెనుకగా జీరాడే రాజలాంఛనమైన పొడవైన పట్టువస్త్రాన్ని నేలకు తగలకుండా పట్టుకొనే వుద్యోగం చేసేవారు కనుక వీరికి పట్నాయకులనే పేరు వచ్చిందని వీరి అభిప్రాయం. '' ఆహిష్కక' శబ్ధానికి అర్థాన్నిచ్చే సందర్భంలో కూడా నీచతాద్యోతకంగా 'పితుర్వ్యచిత్ర సంబంధనాం చిత్ర అహీష్కక స్మృతిః' అని అర్థం చెప్పడం జరిగింది. కాని మిగతా జాతులతో పోల్చినపుడు పట్నాయకులు ఉపాయజ్ఞులైన బుద్ధిజీవులుగా వ్యవహరించినట్లే కనిపిస్తుంది కాని కాయకష్టం చేసిన వారుగా కనిపించరు. అనంతవర్మ చోడగాంగదేవుని వద్దా, కళింగ గజపతుల వద్దా వుండేవారని ప్రసిద్ధి కెక్కిన నవ మహాపాత్రులూ, స్థానిక జమిందారీలలో పట్నాయకులు కొందరు దివాన్‌లుగా వ్యవహరించడమూ పై విషయాన్ని సమర్థిస్తూ వీరిని మేధావివర్గానికి చెందినవారినిగా నిర్ణయించడానికి అవకాశాలను కల్పిస్తూన్నాయి. పైగా లోకల్ రికార్డులను బట్టి ఆయా సందర్భాలలో తమ ఉపాయంతో ఎదురైన సమస్యలను వీరెలా పరిష్కరించారో చూస్తే వీరి బుద్ధివిశేషం స్పష్టం అవుతుంది.

కనుక పట్నాయక్ పదానికి అర్థాన్నిలా చెప్పవచ్చు. - ''పట్ట'' శబ్దానికి గల రాజ్యాధికార సంబంధి అనే అర్థాన్ని బట్టీ ''నాయక'' శబ్దానికి గల మహా విద్వాంసుడనే అర్థంవల్లా, ఓఢ్ర ప్రభువుల రాజవంశాల్లో పట్టాభిషేక సంప్రదాయంగా అనుస్యూతంగా వస్తున్న పట్టాభిషేకం పొందుతున్న వ్యక్తికి బాల్యం నుండే విద్య గరపిన రాజగురువే స్వయంగా తన చేతులతో రాజ మకుటాన్నలంకరించే ఆచారాన్ని బట్టీ పట్నాయకులు బాల్యం నుండి రాజకుమారులకు రాజోచిత విద్యలను నేర్పి ఉత్తమప్రభు పదవికి అర్హులుగా తీర్చిదిద్ది జాతి శ్రేయస్సును అంకితం చేసి మహా మహోపాధ్యాయులనీ ప్రభువుకు రాజగురువులై వారి భక్తి విశ్వాసాలకు మూలకేంద్రాలై వుండేవారనీ నిర్ణయింపవచ్చు.

ఈ నిర్వచనానికి వీరికి గల దత్త, శర్మ పదాల వ్యుత్పత్త్యర్థాలెంతో ఉపబలకంగా వున్నాయి.

**శర్మ - దత్త :-**

''తేషాం వై శస్త్రభేదేన దత్తాశర్మేతిచోత్తతే'' అనే సూక్తి బిబట్టి రాజకుమారులకు యుద్ధవిద్యారహస్యాలను బోధించడం వల్ల ''శర్మ'' అనీ, తమప్రాణాలను ప్రభువులకు అంకితం చేసి వారికోసం ప్రాణాలను సైతం లెక్కచెయ్యని కారణంగా దత్తులు లేక రాజదత్తులనీ వీరికి పేర్లు వచ్చాయి.

రాజకార్యనిర్వహణంలో వీరి దక్షతకీ, అర్హతకీ చిహ్నంగా పాత్ర మహాపాత్ర, మహంత అనే పేర్లు లేక బిరుదులు వీరికి లభించాయి, రాజరహస్యాలను గుప్తంగా దాచగలుగుటచే గుప్తులనీ, కీర్తినిబట్టి మహా ప్రశస్తులనీ, ప్రభువుయొక్క ఇంగితాన్ని కనిపెట్టి ప్రవర్తించ గలుగుటచే ధీమంతులనీ, మంత్రిపదవులను నిర్వహించి మంత్రులనీ, పాండిత్యాన్నీ ప్రతిభనీ సంగీత పరిజ్ఞానాన్నీ బట్టి పండితులనీ చైణికులనీ, భగవంతున్ని దాసభావంతో సేవించడం వల్ల దాసులనీ వీరికి బిరుదులు లభించాయి.

**కరణాల ఇంటిపేర్లూ - వర్గీకరణము :-**

పరిశీలనకోసం ఈ ప్రాంతంలో నివసించే కరణాల ఇంటిపేర్లను వర్గీకరించి చూస్తే ఈ ప్రాంతంలోని ఆయా వూర్ల పేర్లు మీదుగా ఏర్పడిన ఇంటిపేర్లు అధిక సంఖ్యలోనూ, వ్యక్తినామాల మీదుగా ఏర్పడిన ఇంటి పేర్ల సంఖ్య రెండవ స్థానంలోనూ, బిరుదులూ పౌరుష నామాలమీదుగా ఏర్పడిన ఇంటిపేర్ల సంఖ్య చాలా తక్కువగా మూడవ స్థానంలోనూ వున్నాయి.

ఇక వీటి పూర్వాపరాలను గూర్చి ఆలోచిస్తే బిరుదులూ లేక రాజస్థానాల్లో వీరి పూర్వీకులు నిర్వహించిన ఉన్నత పదవులకు ప్రతీకలై నిలచిన అన్నింటికన్న తక్కువ సంఖ్యగల ఇంటిపేర్లు ముందుగా ఏర్పడినట్లూ. ఆ తరువాత స్థలనామాలపై ఏర్పడిన ఇంటిపేర్లూ. ఈ రెంటినీ కలుపుకొంటూ కాలం కొలతలో ఇముడ్చుకోడానికి అవకాశం లేని వ్యక్తి నామాలపై ఏర్పడిన ఇంటి పేర్లూ కనిపిస్తాయి. ఇవిగాక అర్థనిర్ణయానికి సాధ్యం కాని ఇతరాలైన ఇంటిపేర్లు కూడా చాలా తక్కువగా కనిపిస్తున్నాయి. మొత్తం మీద శిష్టకరణాల ఇంటిపేర్లను నాలుగు వర్గాలుగా ఈ

విధంగా విభజించవచ్చు.

1. బిరుదులు లేక ఉన్నత పదవులకు ప్రతీకలైన ఇంటిపేర్లు
2. గ్రామానామాలపై ఏర్పడిన ఇంటిపేర్లు
3. వ్యక్తి నామాలపై ఏర్పడిన ఇంటిపేర్లు
4. అర్థరీత్యావివాదాస్పదమైన ఇతరాలు.

వీటితో వరసగా ఉన్నత పదవులకు ప్రతీకలైన ఇంటిపేర్లు వలన ఈ జాతి పూర్వీకులనుభవించిన వైభవమూ, ఊర్ల పేర్ల మీద ఏర్పడ్డ ఇంటిపేర్ల వలన వీరి వలసలూ, వ్యక్తి నామాల మీదుగా ఏర్పడ్డ ఇంటి పేర్ల మీద ఈ జాతి పొందిన కీర్తినీ ప్రతిష్ఠనీ ఊహింపవచ్చు.

**బిరుదువాచకాలైన ఇంటిపేర్లు :-**

వీరికి చెందిన బిరుదులన్నింటిలోనూ ''పట్నాయక్'' ''శిష్టకరణ'' పదాలు రెండూ అన్నివిధాలా శక్తివంతాలుగా కనిపిస్తాయి. ఈ రెంటికీ గల అర్థవిస్తృతిని బట్టి ఈ రెండూ కులవాచకాలుగా కనిపిస్తాయి. పట్నాయక పదం సంబోధనార్ధకంగానూ కులవాచకంగానూ, ఇంటిపేరు గానూ కూడా వ్యాప్తిలో ఉంది. కాని శిష్టకరణ పదం కేవలం కులవాచకంగా మాత్రమే వ్యాప్తిని పొందింది. మంత్రి, మహంతి, పాత్రుని, పట్నాయుకుని వంటివి మాత్రమే ఈ ప్రాంతంలో ఇంటిపేర్లుగా చెలామణిలో ఉన్నాయి. మిగతావి మాత్రం వీరి పూర్వీకుల ఆయా రాజాస్థానాల్లో నిర్వహించిన ఉన్నత పదవులకు ప్రతీకలై ఆనాటి వీరి సాంఘిక ఆర్థిక స్థితిగతులకు అద్దం పడుతున్నాయి. పైగా ఒక క్రమశిక్షణతో తరతరాల నుండి పైతృకంగా అనుస్యూతంగా ఈ జాతిమొత్తం సంతరించుకొన్న విశ్వాస పాత్రత వ్యవహారదక్షత, విద్యావివేకాలూ, ఉపాజ్ఞత, మేధాశక్తిబిరుదులపై ఏర్పడ్డ ఈ ఇంటి పేర్లవలన స్పష్టమౌతుంది. బహుశా ఈ మేధా ప్రజవల్లనే కాబోలు నాటి ప్రభుత్వాలూ ప్రజానీకమూ కూడా వీరినింతగా అందలం ఎక్కించిందనే ఆశ్చర్యం కలక్కమానదు.

**ఊర్ల పేర్ల మీదుగా ఏర్పడ్డ ఇంటిపేర్లు :-**

ఊర్ల పేర్ల మీదుగా ఏర్పడ్డ వీరి ఇంటి పేర్లను బట్టి ఆంధ్రదేశంలోనికి వీరు ప్రవేశించడం, వివిధ గ్రామాల్లో స్థిర పడడం. అటుపిమ్మట ఆ గ్రామాలను వదలి కొత్త తావులకు కదలిపోగా అంతుకుముందు వారు నివసించిన గ్రామాలే

వారి యింటిపేర్లుగా మారిపోవడం మొదలైన విషయాలు తెలుస్తున్నాయి. వివిధ ప్రాంతాలకు వివిధ కాలాలలో ప్రభావం చూపిన వివిధ సాంఘిక ఆర్థిక రాజకీయ కారణాలనూ సక్రమంగా నిరూపించగలిగినప్పుడు ఈ ప్రాంతం యొక్క సామాజిక చరిత్రను మరింత దీటుగా రచించడానికి అవకాశం కలుగుతుంది.

ఈ వర్గానికి చెందిన వీరి యింటిపేర్లలో సరయవలస, బంటుపల్లి వంటి జాతి, వృత్తి సూచకాలు, నందిగాం సాలిహుండాపు, బలివాడ వుద్దవోలువంటి చారిత్రక ప్రసిద్ధిగల గ్రామనామాలూ, తట్టికోట, లోచర్ల, కొట్టు, గొడబ, మండవకురిటిలాంటి సహజ భౌగోళిక స్థితి సూచకాలూ, ఖస్పా రాయఘడ, నౌపడ వంటి అన్యదేశీయులూ, రేగ, రేగటి, కళ్లేపల్లి వంటి భూస్థితి సూచకాలూ, గంగ్రేటి, లోచర్ల, రొంపల్లి, కళ్లేపల్లి వంటి జలసూచకాలూ, రేగులవలస, కరకవలస, ములగవలస, వెదుళ్ల వలస, మామిడిపల్లి చిలకలవల్లి వంటి వృక్ష జంతు పక్షీ సూచకాలూ అయిన గ్రామ నామాలు చోటు చేసుకున్నాయి.

ఒకొక్కప్పుడు రెండేసి వూర్ల పేర్లు ఒకే యింటిపేరుగాగల పక్కి + లోచర్ల = పక్కిలోచర్ల వంటి రూపాలుకూడా వున్నాయి. అయితే వూరుపేరును బట్టి వీరికాయింటి పేరు కలిగిందా? వీరినిబట్టి ఆ వూరికపేరు కలిగిందా అనే ప్రశ్నకే తావులేదు. వూరిపేరును బట్టి మాత్రమే వీరికాపేరు కలిగిందనీ వీరి ఇంటిపేరు కన్నా వూరిపేరే ప్రాచీనమనీ నిరాఘాటంగ చెప్పవచ్చు.

ఊరి పేర్లు ఇంటిపేర్లుగా మారేటపుడు ఎక్కువ శాతం వూర్ల పేర్లు ఉన్నవి ఉన్నట్లుగానే ఇంటిపేర్లుగా మారాయి కానీ ఔపవిభక్తి ప్రత్యయాలూ సంబంధార్థక ప్రత్యయాలూ చేరిన రూపాలు చాలా తక్కువగా కనిపిస్తాయి. ఔపవిభక్తిక రూపాల్లో కూడా ఇంటి ప్రత్యయాల వ్యాప్తి మాత్రమే కనిపిస్తుంది. కాని ''తి'' ప్రత్యయం చేరిన రూపాలు కనిపించవు.

ఇక అర్థాన్ని గూర్చి ఆలోచిస్తే డబ్బీరు, సింహ్వాపు, నీలాడి వంటి ఇంటిపేర్లకు సరియైన అర్థనిర్ణయం సాధ్యం కాకపోయినా 'ఖస్పా' అనే పదానికి ''బజారు'' అనే అర్థం కనుక, బెహరా అనే పదం బేహారి వ్యాపారి నుండి ఏర్పడివుండడం వలన ఈ కుటుంబాల పూర్వీకులకుగల వ్యాపార సంబధాలను చాలా సులభంగా వూహింపవచ్చు.

అలాగే ఈ ప్రాంతంలో అక్కడక్కడ కనిపించే ''బొద్దాం'' అనే

ఊరిపేరుకిగల బౌద్ధ సంబంధాన్ని పురస్కరించుకొని ''బొద్దాం'' అనే ఊరిపేరుకిగల బౌద్ధ సంబంధాన్ని పురస్కరించుకొని ''బొద్దుమహంతి'' వారి పూర్వీకులను బౌద్ధ సంపదను పరిరక్షించే స్థానికాధికారులుగానూ, ''పోలు'' మహంతి'' వారి పూర్వీకులను నగర పాలకులనుగానే కాకుండా వారి సంతతిని మొదటిరోజుల్లోనే నాగరకతను సంతరించుకొన్నవారుగా వూహింపవచ్చును. ''చౌదరి'' అనే ఇంటిపేరు ప్రక్కనున్న బెంగాల్‌లోని ''చౌధురు'' ప్రభావంతో ఏర్పడినట్లు చెప్పవచ్చును. వ్యక్తి పేర్ల మీదుగా ఏర్పడిన ఇంటిపేర్లలోని ''రావు'' అనే పదం మాత్రం బొబ్బిలి సంస్థానానికి వీరు చేసిన సేవలకు పురస్కారంగా ఏర్పడిన బిరుదుగా నిర్ణయించవలసి ఉంది.

**వ్యక్తి సూచకాలైన ఇంటిపేర్లు :-**

మొట్టమొదటిగా ఒక ప్రాంతానికి వచ్చి స్థిరపడిన వ్యక్తి పేరు మీద కాని, మూలపురుషులుగాని ప్రతిష్ఠగల వ్యక్తులుగాని నాయకులు లేక అధికార్ల పేర్ల మీదగాని, వలస వచ్చిన తనవారికింత ఆశ్రయాన్ని కల్పించిన సహృదయుని పేరున గాని ఇలాంటి ఇంటిపేర్లు ఏర్పడుతుంటాయి. లేకపోతే ఒక ప్రదేశానికి ప్రతినిధిగా తనవారి బాగోగులను చూస్తూ వారితరపున కొంత భూమిని ప్రభువునుండి ఈనాంగానో లేక కౌలుకో గ్రహించి వ్యవసాయాన్ని చేపట్టిన పెద్దమనిషి పేరుమీద కూడా ఇలాంటి ఇంటి పేర్లు ఏర్పడుతూంటాయి.

వ్యక్తులపేర్ల మీద ఏర్పడిన వీరి యింటిపేర్లలో కులవాచకాలైన పాత్రుని, చౌదరి, పట్నాయకుని వంటి వాటితోబాటు మంత్రి, మహంతి వంటి ఉన్నత పదవులను సూచించేవి కొన్నీ, బెహరా, ఖస్సా వంటి కొన్ని వృత్తి సూచకాలూ కూడా కనిపిస్తున్నాయి.

వ్యక్తుల పేర్ల మీదుగా ఏర్పడ్డ ఇంటిపేర్లలో తత్సమరూపాలతో బాటు జడ్డు, సింగు, పోలు, పోతు, బొద్దు, కాశి, యెల్లు, జగ్గవంటి తద్భవాలూ దేశ్య రూపాలుకూడా వ్యాకరణ రీత్యా మార్పుని పొంది కొన్ని పొందకుండా యధాతధంగా కొన్నీ కనిపిస్తున్నాయి.

వ్యక్తులపేర్లని కుదించిన రూపాలకి బిరుదులు చేరిన ''నాగు మహంతి'' జగ్గుమహంతి వంటి ఇంటిపేర్లు కూడా కనిపిస్తున్నాయి.

**ఇతరాలైన ఇంటిపేర్లు :-**

అర్ధనిర్ణయం సాధ్యంకాని ''అల్లిన'' కొట్టిన ''డబ్బీరు'' ''నీలాడి'' వంటి ఇంటిపేర్లు ఈ కోవలోకి వస్తాయి. జయపూర్ ప్రాంతం నుండి ఉద్యోగరీత్యా వచ్చి స్థిరపడిన కుటుంబాలలో వ్యక్తి నామానికి ముందు తండ్రి పేరును ఇంటి పేరుకి బదులుగా చేర్చుకొనే సంప్రదాయంకూడా కనిపిస్తోంది. ఉదాహరణకు '' రాధాకృష్ణగోపీనాధ పట్నాయక్ వంటి పేర్లు.

**ఇంటిపేర్లు - అవి మారిపోవడాలూ :-**

కుప్పిలి ఇంటిపేరు గల ఒకవ్యక్తి అసాధారణ ప్రజను చూపి తానొక్కడే అసహాయశూరుడై శత్రువులను తరిమికొట్టి సందులకు బొబ్బిలి సంస్థానాధీశ్వరులచే ''ప్రతాపరావు'' అనే బిరుదుతో సత్కరింపబడ్డంతో అతని వంశం వారంతా తమ యింటిపేరును ''కుప్పిలి'' నుండి ప్రతాపరావు వారిగా మార్చుకున్నారు.

అలాగే విజయనగరం సంస్థానానికి చెందిన మదపుటేనుగు కట్టు తెంచుకొని పూళ్ళ మీదపడి సర్వనాశనం చేస్తూంటే 'బగ్గాం' కుటుంబీకుడైన ఒక వీరుడు దానిని వెంటదరిమి గజపతినగరం పరిసరాల్లో లొంగదీసుకుని విజయచిహ్నంగా దానిమెడలో గంట కట్టినందులకు 'గజగంటారావు'గా కీర్తింపబడినందులకు పౌరుషంగా అతని వంశవారు తమ యింటిపేరును ''బగ్గాంవారు'' నుండి ''గజగంటావారు'' గా మార్చుకొన్నారు.

**పరిశీలనా సారాంశం :-**

చరిత్రకీ కాలానికీ మధ్య ఒక విడదీయరాని అనుబంధం వుంది. కాలంతోబాటే చరిత్రకూడా మారుతూవుంటుంది. అంటే గతంలో చరిత్ర సృష్టించిన స్థితియెప్పుడూ ఉన్నది ఉన్నట్లుగా నేటికాలంలోనూ, నేటి స్థితి ఇప్పటిలాగే ముందు ముందూ ఎప్పడూ వుండదు. కనుక నిరంతరం మారిపోతుండే కాలగర్భంలో చరిత్ర సృష్టించిన సంస్కృతి యొక్క చైతన్యాన్నీ, పరిణామాన్నీ, వారసత్వానీ, అనుస్యూతత్వాన్నీ ఏకప్రస్పృతులను దాని సజీవ వర్తమాన స్థితిని బట్టి బేరీజు వేసుకొన్నప్పడు మాత్రమే ఒక జాతియొక్క సాంఘిక ఆర్థిక రాజకీయ స్థితిగతులపట్ల పరిపూర్ణంగా సదవగాహనకు రావడానికి వీలవుతుంది. పట్నాయకుల ఇంటిపేర్ల ను బట్టి మారిన వీరి సాంఘిక ఆర్థిక రాజకీయ పరిస్థితులను నాలుగు దశలలోనికి

విభజింపవచ్చును.

మొదటి దశలో ప్రభువులతో ఈ నేలమీద కాలుమోపిన వీరు విజేతృ వర్గానికి చెందిన ఉన్నతోద్యోగులుగా మహావైభవోపేతమైన జీవితాన్ని గడిపారనడంలో సందేహంలేదు. తాము నిర్వహించే పదవుల్ని బట్టి వీరికి స్థానికుల మధ్య ప్రశస్తి లభించడంతో వీరి ఉన్నత పదవులే ఇంటిపేర్లుగా మారిపోయాయి. అధికారమూ, హోదాలను సూచించే ఈ యింటిపేరల సంఖ్య చాలా తక్కువగా ఉన్నట్లే ఈ యింటిపేర్లు గల కుటుంబాల సంఖ్య కూడా చాలా తక్కువగా కనిపిస్తుంది. భాష, ఆచార వ్యవహారాల విషయంలో సాంస్కృతిక వినిమయం జరిగిందనడానికి ఎట్టి ఆధారాలు లేవు పైగా మంత్రి, మహంతో, పాత్రో, మహాపాత్రో పట్నాయకో వంటి పదాలు ఒరియా ఉచ్చారణతోనే కనిపిస్తాయి. ఈ దశలో పాలకవర్గం వ్యక్తులుగా అధికారులుగా వీరు స్థానికులతో వ్యవహార రీత్యా మాత్రమే కలిసినట్టు కనిపిస్తుంది. కానిఅవసరానికి గాని, స్నేహ ధర్మానికి గాని స్థానికులతో కలిసినట్లు కనిపించదు. ఏది ఏమైనా ఈ జాతి చరిత్రలో ఈ కాలాన్ని ఒక మహోజ్వల ఘట్టంగా అభివర్ణింపవచ్చును.

మొత్తం దక్షిణ భారతదేశం మీద ఆధిపత్యంకోసం గజపతులకూ అశ్వపతులకూ, నరపతులకూ మధ్య జరిగిన పెనుగులాటల్లో ఒకానొక కాలంలో గజపతి ప్రభువులు నర్మదాతీరం నుండి సింహళం వరకూ కళింగాంధ్ర సామ్రాజ్యాన్ని వ్యాపింపజేసినా, అటు కేరళలోని కావేరి నుండి మహేంద్రగిరి వరకూ వీర రాజేంద్రచోళుడు జరిపిన దండయాత్రలు ఒక స్థితిలోనూ, హంపీ నుండి కటకం వరకు కృష్ణదేవరాయులు జరిపిన దండయాత్ర మరొకసారీ, అంతకు ముందు 11 వ శతాబ్దంలో అనంతవర్మ చోడగాంగదేవుడు తన రాజధానిని ముఖలింగం నుండి కటకానికి మార్చడమూ, కళింగాంధ్ర భూమి నిరంతర యుద్ధాలకు రంగస్థలంగా మారడమూ వీరి వలసలూ, వ్యాప్తి విషయంలో పరిమితులను కల్పించాయని చెప్పవచ్చు. స్థిరమైన సరిహద్దుగా ప్రభువులు సింహాచలాన్ని నిర్ణయించి, ఆక్రమిత భూ భాగంలో తమ ప్రభుతకు స్థిరత్వాన్నీ శాశ్వతత్వాన్నీ కల్పించుకోవలసిన అవసరాన్ని గుర్తించడంతో ఈ ఆక్రమిత భూభాగంలో ఒక నిర్దుష్టమైన సర్వే జరిపి దాన్ని పాలనాయంత్రాంగం లోనికి ఇముడ్చవలసిన బాధ్యత కూడా పట్నాయకుల మీద పడింది. అందుకే ప్రభువుల గమనాన్ని బట్టి వారిననుసరించిన కరణాల

కుటుంబాలకూ కొంత కాలంపాటు ముందుకీ, మరొకప్పుడు మరింత వెనక్కీ నడవాల్సివచ్చినా మొత్తం మీద విశాఖపట్నం నుండి గంజాం వరకూ గల భూభాగంలోనే వీరు స్థిరపడవలసి వచ్చింది అంతేకాదు క్రొత్త నిధుల నిర్వహణ కోసం ముఖ్య కేంద్రాలను వదలి మరింత లోపలికి వ్యాపించాల్సిన అవసరాన్ని బట్టి పట్నాయకులు గ్రామసీమలకు చేరుకోవాల్సివచ్చింది. సరిగ్గా ఈ దశలోనే ఈ జాతి పతనానికి కూడా గట్టి పరిస్థితులు సమకూరాయని వూహించవచ్చు. గజపతుల సామ్రాజ్యం అంతరించడంతో ఈ జాతి రాజాశ్రయాన్ని కోల్పోయింది. ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోతున్న జనాభా ఒక వైపూ, రోజు రోజుకీ దిగజారి పోతున్న ఆర్థిక పరిస్థితులు మరొకవైపూ ఈ జాతిని వీధిలోకి నెట్టేశాయి. ఇది వీరి రెండవ దశ.

ఈ దశలో ఉన్నత పదవులకు ప్రతీకలైన ఇంటిపేర్లూ వ్యక్తుల పేర్లమీదుగా ఏర్పడిన ఇంటిపేర్లతో బాటు క్రిందటి దశలోముఖ్యకేంద్రాలైన గ్రామాలుకూడా వీరి ఇంటిపేర్లలో చోటు చేసుకున్నాయి. స్థానికులతో మరింత సన్నిహితంగా మసలాల్సిన అవసరం వీరి భాషా వ్యవహారాల్లో గొప్ప మార్పుని తెచ్చింది. పలుకుబడిలో తెలుగుదనమేకాక వివాహాదుల్లో కూడా తెలుగుతనాన్ని సంతరించుకొన్నారు.

ఇక మూడవ దశలో ప్రభువులూ అంతరించడంతో వీరు జమీందారుల నాశ్రయించాల్సి వచ్చింది. ఇంతవరకూ ఉద్యోగ వైభవంతో గ్రామసీమలకు చేరుకున్న పట్నాయకులు పేదరికపు తీపుతో బ్రతుకు తెరువుకోసం మరింత లోతుగా పల్లెలకు చేరుకోవాల్సి వచ్చింది. ఒక వైపు సిర్లాంకోట వంటి పట్నాయకుల స్వంత జమీందారీ వున్నా, మాడుగుల, అనకాపల్లి చీపురుపల్లి, పాలకొండ, బొబ్బిలి, సాలూరు, పాచిపెంట, చెముడు, మక్కువ, పార్వతీపురం, సంగంవలస మేరంగి, జయపురం వంటి సంస్థానాల్లో దివాన్ గిరీ నుండి గ్రామకరణాల వరకూ వీరికి ఆశ్రయాలూ లభించినా అధిక సంఖ్యలో కుటుంబాలు బ్రతుకు భారానికి గురికావలసి వచ్చిందనే చెప్పాలి.

ఈ దశలో గ్రామనామాల మీదుగా మరిన్ని ఇంటిపేర్లు ఏర్పడడం మరింతగా వీరు పల్లె సీమలకు వ్యాపించిన సంగతిని ఋజువుపరుస్తోంది. పదవులకు ప్రతీకలైన ఇంటిపేర్లు ఏ ప్రాముఖ్యతా లేని మామూలూ ఇంటి పేర్లుగా గతవైభవ చిహ్నాగా మిగిలిపోయినా ఆయా సంస్థానాధిపతులకు నిస్వార్థ సేవ, ఎనలేని పరాక్రమాన్ని ప్రదర్శించి వీరు పొందిన గౌరవచిహ్నాలైన ''గజగంటరావు''

''ప్రతాపరావు'' వంటి బిరుదులు ఇంటిపేర్లుగా మారిపోవడం కూడా కనిపిస్తుంది. క్రిందటి దశలో వీరు నివసించిన గ్రామాలే వీరికి ఇంటిపేర్లుగా అధిక సంఖ్యలో కనిపిస్తాయి. ఈ దశముగిసే నాటికి కరణాలు ఆంధ్రులలో ఒకరయ్యారనడంలో సందేహం లేదు.

శ్రీకాకుళం తక్త్‌కి షేర్ మహమ్మద్‌కి తరువాత నిజాంచే ప్రతినిధిగా సబ్‌నవాబుగా నియుక్తుడై దత్త మండలాలను ఆంగ్లేయులకప్పగించే వరకు ఈ ప్రాంతాన్ని పరాలించిన శ్రీ కుప్పిలి కూర్మయ్య పట్నాయకుల వంటి మహోన్నత వ్యక్తులున్నా ఈ కాలంలో పట్నాయకుల జీవన పోరాట సమస్య మిక్కిలి జటిలంగానే కనిపిస్తుంది. ఈ దశలో అందరికీ సాధ్యంగాని కరిణీకాలే వీరి వృత్తులూ జీవనాధారాలు.

ఆంగ్లేయుల పాలనాకాలం నుండి ప్రస్తుత కాలం వరకూగల ఈ దశ ఈ జాతి చరిత్రలో సజీవ వర్తమాన స్థితి. ఈ దశలో ఆంగ్లేయుల కాలంలో పట్నాయకులనేక కష్టాలకు గురికావలసివచ్చింది. ఆంగ్లేయుల విభజించి పాలించడమనే కుటిల రాజనీతిని బహిరంగంగా నిరసించడం, ఆంగ్లేయులు తమ భాషా సంస్కృతులను భారతీయులపై బలవంతంగా రుద్దడం ఆంగ్లేయులపట్ల వీరి నిర్లక్ష్యవైఖరికి కారణాలు. ఫలితంగా ప్రభుత్వం నుండి వీరికి నిరాదరణఎదురౌడమే కాకుండా వీరు అణచివేయబడినట్లుకూడా వూహింపవచ్చు. స్వాతంత్ర్యం లభించాక జాతి పునర్నిర్మాణం జరిగేటప్పుడు కూడా ఎందుచేతనో వీరి దేశభక్తికి తగిన గుర్తింపు లభించడం జరగలేదు. తరువాత తరువాత ప్రభుత్వం ఏపార్టీ దైనా పట్నాయకులు సవతితల్లి ప్రేమనే రుచిచూశారు. ప్రస్తుత ప్రభుత్వం గ్రామాధికారుల వుద్యోగాల్ని రద్దు చెయ్యడంతో కొన్ని వేల కుటుంబాలు ఆర్థికంగా నిస్సహాయస్థితిలోకి దిగజారిపోయాయి. తమను సానుభూతితో వెనుకబడిన కులాల జాబితాలో చేర్చి ఒకనాడు తమ పిల్లలనుభవించిన రిజర్వేషన్ సౌకర్యాలను తిరిగి కల్పించవలసిందిగా వీరు ప్రభుత్వానికి చేసుకొన్న విన్నపంకూడా నిరాకరింపబడ్డం మిక్కిలి శోచనీయం. దిబ్బల్ని కొట్టిన మట్టితో పల్లాల్ని నింపినట్లు కాకుండా సర్వసమానత్వం కోసం పేదలందరి యొక్క సాంఘిక ఆర్థికపరమ్మైన నిజమ్మైన స్థితిని గ్రహించి గతంలోని లోపాల్ని పునరావృతం కాకుండాసరిదిద్దుకొంటూ వర్తమానంలోంచి భవిష్యత్తులోకి బాటలు పడినప్పడే దేశాభ్యున్నతి సాధ్యం

అవుతుంది. అందుకే గతవైభవ చిహ్నాలుగా వట్టిపోయి, మిగిలిపోయిన బిరుదువాచకాలైన ఇంటిపేర్లు ఆర్థికంగా వెక్కిరిస్తున్నా, దారిద్ర్యపు చేదుని తనివితీరా గ్రోలుతూనే, అనుస్యూతంగా తమకు పారంపర్యంగా సంక్రమించిన ఉపాయజ్ఞతనీ, గాంభీర్యాన్నీ, వ్యవహారదక్షతనీ, ఆధారంగా బాధల్నీ బరువుల్నీ అణచి పెట్టుకొన్ని బాలన్స్ తప్పకుండా ఆశతో భవిష్యత్తుకేసి చూస్తూ ముందుకడుగేస్తున్నారు పట్నాయకులు.

నిజానికి గుర్తింపుకోసం ఏర్పడినట్లు చెప్పబడే ఇంటిపేర్ల వెనుక ఇంత చరిత్ర, ఇన్ని మరుగుపడిన సత్యాలూ వున్నట్లు ప్రయత్నిస్తేకాని తెలియదు అందుకే మానవజాతి నాగరికతా పరిణామ దశల్లో వందల వేల సంవత్సరాలనాటి రకరకాల సామాజిక స్థితిగతులకూ, ప్రజల ఆలోచనలకూ, మానసిక ప్రవృత్తులకూ, అవసరాలకూ అనుగుణంగా పుట్టి, భాషలోని ఇతర పదజాలంలాగే క్రమక్రంగా కొంత మార్పుని పొందీపొందకా ఆనోటా ఈ నోటాబడి నేటికిలా నిలచివున్న వూర్ల పేర్లు మనుష్యుల పేర్లు వాటికి సమాంతరంగా అనుశృతంగా పుట్టిన ఇంటిపేర్లూ ఐజాక్‌టేలర్ మహాశయుడు చెప్పినట్లు నిజంగా ఒక జాతి చరిత్రనూ, భాషనూ, సంస్కృతినీ దాచుకున్న శిలాజీవే.



## -: గోత్రములు - ఇంటిపేర్లు :-

( సేకరణ : శ్రీ జే. వి. యస్. ప్రసాద్ గారు )

### 1. యాజ్ఞవల్క (ఉలికేశ్వర) :

1) కుప్పిలి 2) ప్రతాపరావు 3) కొట్టక్కి
4) మగడ 5) బొండపల్లి 6) తట్టికోట
7) గలాపల్లి 8) కుప్పన్న గారి 9) గడగమ్మ
10) బెలగాం 11) ముగడ

### 2. భారద్వాజ :

1) పక్కి 2) భాసూరు 3) భోగిల
4) రాయఘడ, 5) మద్ధారావు 6) రాజేటి
7) డొంకాడ, 8) సింహోపు 9) వంతరాం
10) బెహరా 11) వీరఘూట్టాపు 12) దధిరావు
13) రథిరావు 14) కూరాడ 15) రేగులవలస
16) మణిపాత్రుని 17) నాగమణి 18) చౌదరి
19) కొట్టిన 20) రేగిడి 21) మానాపురం
22) ఆరికతోట 23) చిలకలపల్లి 24) గొడబ
25) కొట్టిశ 26) వాడాడ 27) ఉటపల్లి
28) నీలయ్యవలస, 29) సిర్లాం 30) శివ్వాం
31) కిమ్మి, 32) చంద్రశేఖరుని
33) కన్నాం 34) మేడపల్లి 35) కొట్టుగుమడ
36) బెహరా ( బొంతల కోడూరు బెహరా ), 37) బలివాడ
38) శేఖర మహంతి 39) గురు మహంతి
40) కొన్నాడ 41) రుద్ర మహంతి
42) నాగు మంత్రి 43) బంధలుప్పి 44) కస్వా

### 3. గౌతమ :

1) కరకవలస 2) రొట్టవలస 3) వుద్దవోలు

4) పాత్రుని మహంతి 5) మామిడిపల్లి 6) బంటుపల్లి
7) జక్కువ 8) గర్బాం 9) సాహిని
10) రొంసిల్లి 11) బుదరాయవలస,
12) పోరాం 13) బుసాయవలస 14) అక్కుమహంతి

4. ఆత్రేయ :
1) వాంగ్రంగి 2) మునగవలస 3) కొండవలస
4) బగ్గాం 5) లావర 6) కలిమహంతి

5. మౌద్గల్య (ముద్గల) :
1) శేఖరమహంతి 2) పంచాది, 3) మార్కొండ పట్నాయక్
4) రేగ 5) తామరఖండి 6) ఆరసాడ
7) శేఖర మహంతి ( భరద్వాజ గోత్రం వాళ్ళు ) మరియు శేఖర మహంతి (నాగేశ్వర గోత్రం)
8) శేఖర మహంతి ( మౌద్గల గోత్రం) 9) మార్కొండ పుట్టి

6. కౌండన్య ( కౌండిల్య, కూడిన, కౌండిన్యస ):
1) మంత్రి 2) గజగంటారావు 3) నయరగరురావు
4) జయతి, 5) అమరాం 6) ఆగూరు.
7) గార 8) కొర్లాం 9) చిక్కాలవలస
10) వెంకు మహంతి

7. శాండిల్య :
1) బలివాడ, 2) ఇప్పిలి 3) అమిటి
4) లోచర్ల 5) నందిగాం 6) కవిటి
7) రావుపల్లి 8) శేఖరమహంతి
9) బలివాడ ( భరద్వాజ కూడా ఉన్నారు) 10) కవిటి భద్ర
11) పాచి పెంట 12) కూరాడ 13) బెహరా
14) రావిపల్లి 15) బంటుపల్లి 16) గర్బాం

8. కశ్యపు :
1) డబ్బీరు 2) త్యాడ 3) లావేటి

4) రాజాపురం 5) కోట 6) గంద్రేడు

7) పట్నాయకుని 8) ఖస్పా 9) పురుషోత్తమహంతి

10) సరయవలస 11) గంద్రేటి 12) పద్మాపురం

13) కొట్టు 14) లావుడి 15) అల్లిన

16) బలగ 17) అల్లువాడ 18) కస్పామక్కువ

19) జన్ను మహంతి 20) మక్కువ 21) కూనేటి

22) గార 23) కణపాక 24) శంబు మహంతి

25) శాంతి మహంతి 26) కాశి మహంతి

27) రాజాం 28) గురువాం 29) చిన్ను మహంతి

30) కొండు మహంతి 31) రౌతుల 32) ఏలూరి

33) తుంబలి 34) కొట్లంకి

## 9. శ్రీ వత్స:

1) రాజపాత్రుని 2) సదాశివుని 3) అంపలాం

4) నందిగాం 5) జొద్దు మహంతి 6) పోలు మహంతి

7) పోతు మహంతి 8) పోలాకి 9) జోగి మహంతి

10) బాలంకి 11) విప్పలవలస 12) బొద్దు మహంతి

## 10. నాగేశ్వర (అంగిరస) నాంగాంగీరస ( నాగమల్లి ) :

1) నౌపడా 2) రఘుపాత్రుని 3) ఉరిటి

4) ఉద్ధండరావు 5) నాగుమహంతి 6) జగ్గు మహంతి

7) నారాయణ మహంతి 8) పొట్నూరు

9) పెదపెంకి 10) సంతపురిటి 11) మక్కువ

12) అనంత పట్నాయకుని 13) పట్నాయకుని

14) వెదుళ్ళవలస 15) మరువల్లి 16) కూరాడ

17) రషి 18) మరుపల్లి 19) కూరాడ

20) రాజమహంతి 21) కిమిడి 22) బెహర

23) కస్పా 24) వెంకు మహంతి 25) ఉర్లాం

26) కంద మహంతి 27) రఘుమహంతి 28) లుంబూరు

29) ఊటపల్లి 30) పిట్టాడ 31) కంఠిమహంతి

32) శమంతరావు 33) బెహరా ( పార్వతీ పురం వాళ్ళు )
34) దీప్తి మహంతి 35) సింగు మహంతి 36) పాపడ
37) మరివాడ 38) విశాయి 39) ఇటిక
40) పార్వతీపురం 41) కిమిడి 42 ) కాశి మహంతి

**11. కౌసిక :**

1) యెల్లు మహంతి 2) కాశి మహంతి 3) రాజ మహంతి
4) దుర్గు మహంతి 5) బలరాం మహంతి 6) సాలెహుండాం
7) తోణంగి 8) కొర్లాం 9) పొట్నూరు
10) తలసముద్రం 11) కంఠి మహంతి 12) చంద్ర మహంతి
13) రామ మహంతి 14) బెహరా ( శృంగవరపుకోట ప్రాంతపు వారు )
15) కణితి మహంతి

**12. హరిత ( హరిదశ ) :**

1) చిన గొడబ 2) ములగ 3) నరశిపురం
4) దామోదర పాత్రుని

**13. గరుడోచర ( నాగమల్లి ) :**

1) దామోదర పాత్రుని

**14. అక్షీష :**

1) గశమంతరావు

**15. శుంగ :**

1) శతమంతరావు

**16. శంఖ ( శంకేశి ) :**

1) బాడంగి 2) చంచలాం

**17. వాల్మీకి :**

1) బగ్గాం

**18. మాండుక్య :**

1) రొంపిల్లి

19. ప్రతీశ్వర :

1) చక్రధర మహంతి

20. వశిష్ఠ (కర్కట) :

1) శింగుమహంతి 2) నడిపిల్లి

21. పరాశర :

1) నీరాం 2) వీణం 3) చక్రధర మహంతి

22. విశ్వాస గోత్రం :

1) బట్లంకి

23. వెలిశల :

1) వడేకారి 2) గడేకారి

24. విష్ణువర్ధన :

1) మశఫల

